RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 341 పేజీలు - 04 వెల - 05/- ఆదివారం 25 ఆగష్టు 2024

## ఏపీ రాజధాని పనుల ప్రారంభానికి
# ముహూర్తం ఫిక్స్..!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24: ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పున:ప్రారంభానికి చంద్రబాబు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులకు డిసెంబర్ ఫస్ట్ నుండి ప్రారంభించనున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ 2024 కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి వచ్చిన బిల్డర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నిర్మాణరంగ అభివృద్ధితో పాటు రాజధాని అమరావతి నిర్మాణంగ గురించికూడా మంత్రి ఆసక్తికర కామెంట్స్ చేసారు. రాజధాని అమరావతి నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో శరవేగంగా నిర్మాణపనులు జరుగుతాయి... ఈ ప్రభుత్వంలోని అమరావతి పూర్తిస్థాయిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు. అమరావతి నిర్మాణానికి రూ. 60వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నట్లు నారాయణ తెలిపారు. భవిష్యత్ లో ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేసారు.

మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వోద్యోగులకు
# పెన్షన్ గ్యారంటీ

## మూడు కీలక పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం



విదేశీ పర్యటన ముగించుకుని భారత్ తిరిగొచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీలో మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం

కీలక పథకాలపై చర్చ... ఆమోదం

కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్



2లో

## రెడ్లకు మళ్లీ షాక్ ఇచ్చిన జగన్..!

## రాష్ట్రంలో 11 నగర వనాల అభివృద్ధికి
# కేంద్రం నిధులు మంజూరు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24: రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఆమోదం తెలియ చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాలు అభివృద్ధి నిమిత్తం తొలి విడతగా రూ. 15.4 కోట్లను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో గార్గేయపురం నగర వనం, కర్నూలుబీ కడప నగర వనం, వెలగాడ నగర వనం, నెల్లిమర్లబీ చిత్తూరు డెయిరీ నగర వనం, చిత్తూరుబీ కలిగిరి కొండ నగర వనం, చిత్తూరుబీ కైలాసగిరి నగర వనం, శ్రీకాళహస్తిబీ ప్రకాశరావుపాలెం నగర వనం, తాడేపల్లిగూడెంబీ శ్రీకృష్ణదేవరాయ కోట ఎకో పార్క్ నగర వనం, పెనుకొండబీ బత్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్క్ నగరవనం, కదిరిబీ కాశీబుగ్గ నగర వనం, పలాసబీ ఈస్టర్న్ ఘాట్ బయోడైవర్సిటీ సెంటర్ నగర వనం, విశాఖపట్నంలను అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ శాఖ



అధికారులతో చర్చించారు. నగర వనాలకు సంబంధించిన పనులపై ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి వేగంగా పనులు సాగుతున్నాయనీ, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రి గారికి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని ఉప ముఖ్యమంత్రి గారు తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన మందకృష్ణ..!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిశారు. హైదరాబాద్‌లోని ఏపీ సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణకు శాలువా కప్పి చంద్రబాబు సత్కరించారు. ఇటీవల సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో మందకృష్ణ పలువురు ముఖ్య నేతలను కలుస్తున్నారు.

## ఢిల్లీ వెళ్లి మీ బాబాయ్ కేసు కోసం ధర్నా చేయండి..!

- జగన్‌పై మంత్రి అనిత ఫైర్.




**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24:** జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉంది. చనిపోయిన వాళ్ళ దగ్గరికి వచ్చి నవ్వుతూ మాట్లాడతారు. ఏపీలో రెండు ప్రమాదాలు జరగడం దురదృష్టకరం అన్నారు హెూంమంత్రి వంగలపూడి అనిత. ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తమైందన్నారు.

మిగతా 4లో

# పాలనలో గేర్ మార్చిన బాబు..!

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24:**



గతంలో ముఖ్యమంత్రిగా పని చేస్తున్న సమయంలో చంద్రబాబునాయుడు జిల్లాల పర్యటనకు వెళుతున్నప్పుడో, జిల్లా హెడ్‌క్వార్టర్ దాటి బయటకు వెళుతున్నారంటేనో , ఏ కార్యక్రమాన్ని నిర్వహించినా, ఏ కార్యక్రమంలో పాల్గొన్నా చాలా పెద్ద ఎత్తున జన సమీకరణ ఉండేది. ముఖ్యంగా మహిళా సంఘాలను తరలించేవారు. స్కూల్ పిల్లలను తీసుకొచ్చేవారు. పార్టీ క్యాడర్ కూడా అక్కడికి వచ్చేది. ఓ బహిరంగసభ తప్పనిసరిగా ఉండేది. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కూడా ఇలాగే ఉండేది. ఆయన బటన్ నొక్కే కార్యక్రమాలలో చాలా పెద్ద ఎత్తున జనసమీకరణ జరిగేది. అక్కడి నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడేవారు. ఈ బహిరంగసభలు ప్రభుత్వ ఖర్చుతోనే జరిగేవి. చాలా సంవత్సరాలుగా ఇలాగే జరుగుతూ వచ్చింది. నిజానికి ఇలాంటి వాటికి శ్రీకారం చుట్టిందే చంద్రబాబునాయుడు. జన్మభూమి పేరుతో ఆయన సభలు నిర్వహించారు. ర్యాలీలు కూడా చేశారు. వీటిల్లో విద్యార్థులు, మహిళా సంఘాల పార్టిసిపేషన్ తప్పనిసరిగా ఉండేది. నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన చంద్రబాబు తాను ఈ సారి తాను పూర్తి భిన్నంగా కనిపిస్తానని చెప్పారు. 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని అంటూ నిజంగానే కొత్తగా కనిపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనట్టుగా, గతంలో ఎప్పుడూ ఆయన పర్యటనలో చూడనట్టుగా ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా పర్యటనలు చేస్తున్నారు. ఉదాహరణకు మడకశిరలో చంద్రబాబు పర్యటనకు సంబంధించిన పర్యటన చూస్తే అక్కడ పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు మంగళగిరిలో కూడా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రెండు సందర్భాలలో కూడా ఎలాంటి హడావుడి లేకుండా నేరుగా ప్రజల దగ్గరకు వెళుతున్నారు. పెద్ద హడావుడి లేకుండా, రోప్‌లు లేకుండా, పోలీసులు ప్రజలను నెట్టివేయకుండా చంద్రబాబు పర్యటనలు సాగుతున్నాయి.



2లో

## అచ్యుతాపురం దుర్ఘటనలో ప్రజల ప్రాణాలను బలిగొన్న పాపం జగన్ దే..!

-ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిసంచలన వ్యాఖ్యలు.

# కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ గ్యారంటీ

దిల్లీ: ఆంధ్ర ప్రగతి ఆగస్టు 24:
కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. భాగస్వామ్య పెన్షన్ పథకం (సీపీఎస్) స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కనీస పెన్షన్ రావాలంటే 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. భాగస్వామ్య పెన్షన్ పథకంలో భాగంగా నేషనల్ పెన్షన్ సిస్టంలో (ఎన్‌పీఎస్) చేరిన 23 లక్షల మంది ఉద్యోగులకు ఈ కొత్త పథకం వర్తించనుంది. 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రస్తుతం ఎన్‌పీఎస్ వర్తిస్తోంది. వీరందరూ యూపీఎస్ పరిధిలోకి రానున్నారు. ప్రస్తుతం ఎన్‌పీఎస్‌లో ఉద్యోగి జమచేసే చందా ఆధారంగా పెన్షన్ వస్తోంది. అంతకు ముందు చందాతో సంబంధం లేకుండా వేతనంలో 50శాతం వరకూ పెన్షన్ వచ్చేది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ యూపీఎస్ విధానానికి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత వివరాలను కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

ఎన్‌పీఎస్ చందాదారులంతా యూపీఎస్‌లోకి మారవచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి (2025 ఏప్రిల్ 1 నుంచి) యూపీఎస్ అమల్లోకి వస్తుంది.

23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్‌తో ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్ర ప్రభుత్వాలూ ఇందులో చేరాలని భావిస్తే 90 లక్షల మందికి లాభం కలుగుతుందని మంత్రి తెలిపారు.

### ఇదీ యూపీఎస్..

50%.. పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న మూల వేతన (బేసిక్) సగటులో సగం పెన్షన్‌గా అందుతుంది.

25 ఏళ్లు.. సగం పెన్షన్‌గా అందుకోవాలంటే ఉండాల్సిన కనీస సర్వీసు.

60%.. పెన్షన్‌దారు మరణించాక వారి భాగస్వామికి పెన్షన్‌లో అందే శాతం.

రూ.10,000.. ఉద్యోగికి అందించే కనీస పెన్షన్.

10 ఏళ్లు.. పెన్షన్‌కు అర్హత సాధించాలంటే కావాల్సిన కనీస సర్వీసు.

### ఇతర ప్రయోజనాలు

ద్రవ్యోల్బణ సూచీ లెక్క ఇదీ.. గ్యారంటీ పెన్షన్, గ్యారంటీ కుటుంబ పెన్షన్, గ్యారంటీ కనీస పెన్షన్‌కు కరవు పరిహారాన్ని (డియర్‌నెస్ రిలీఫ్- డీఆర్) పారిశ్రామిక కార్మికులకు వర్తింపజేసే అఖిల భారత వినియోగ ధరల సూచీ (ఏఐసీపీఐ-ఐడబ్ల్యూ) ఆధారంగా నిర్ణయిస్తారు.

10వ వంతు: గ్రాట్యుటీకి అదనంగా పదవీ విరమణ చేసిన రోజున ఏక మొత్తం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇది నెల వేతన మొత్తంలో (వేతనం ం డీఏ) 10వ వంతును లెక్కగట్టి చెల్లిస్తారు. దీనికి ప్రతి 6 నెలల సర్వీసును ఒక యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ చెల్లింపునకు, పెన్షన్‌కు ఎటువంటి సంబంధం లేదు. దీనివల్ల పెన్షన్ తగ్గదు.

### కొత్తగా భారం పడదు

ఉద్యోగులు కొత్తగా తీసుకొస్తున్న యూపీఎస్‌ను ఎంచుకుంటే అదనపు భారం పడదు. ప్రస్తుతమున్న 10శాతం చందానే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ వాటా 14.5 శాతం నుంచి 18శాతానికి పెరుగుతుంది.

ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి యూపీఎస్ బకాయిలను చెల్లించడానికి రూ.800 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. తన వాటా పెంపు ద్వారా ప్రభుత్వం అదనంగా రూ.6,250 కోట్లను భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో చేరితే అదనపు భారాన్ని అవే భరించాల్సి ఉంటుంది.

భాగస్వామ్య పెన్షన్ విధానంపై ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో గత ఏడాది కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమితులైన టీవీ సోమనాథన్ నేతృత్వంలో ఒక కమిటీని ఆర్థికశాఖ ఏర్పాటు చేసింది. ఎన్‌పీఎస్‌లో చేయాల్సిన మార్పులపై సమీక్ష జరిపి సిఫార్సులు చేయాల్సిందిగా సూచించింది. మరోవైపు భాజపాయేతర పార్టీల పాలిత రాష్ట్రాల్లో భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని ఎత్తేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమల్లోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో అధ్యయనం జరిపిన సోమనాథన్ కమిటీ పలు సిఫార్సులు చేసింది.

యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుందని టీవీ సోమనాథన్ తెలిపారు. ఇది ఇప్పటికే పదవీ విరమణ చేసిన, 2025 మార్చి 31వ తేదీ నాటికి పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులకు వర్తిస్తుందని వెల్లడించారు. ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి బకాయిలతో సహా చెల్లిస్తామని వివరించారు.

బయో ఈ3..: బయో టెక్నాలజీ రంగంలో అభివృద్ధి దిశగా పయనించేందుకు వీలుగా తీసుకొచ్చిన బయో ఈ3 (ఆర్థిక, పర్యావరణ, ఉద్యోగ కల్పన కోసం బయో టెక్నాలజీ) విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బయో టెక్నాలజీ రంగాల్లో పరిశోధన, అభివృద్ధికి ఈ విధానం దోహదపడనుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

విజ్ఞాన ధార: సైన్స్ అండ్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంచుకోవడం, పరిశోధన, ఆవిష్కరణ, టెక్నాలజీ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రస్తుతమున్న 3 పథకాలను కలిపి విజ్ఞాన ధార పేరుతో తీసుకొస్తున్న కొత్త పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. . పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు, పరిశ్రమలు, స్టార్టప్‌లకు సంబంధించిన అన్ని స్థాయిల ఆవిష్కరణలను ప్రోత్సహించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం (2021-22.. 2025-26) కాలంలో విజ్ఞాన ధారకు రూ.10,579 కోట్లను కేటాయించనున్నామని తెలిపారు.

# ఏపీ రాజధాని పనుల ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్.!

*(మొదటి పేజి తరువాయి)*

కేవలం అమరావతి ప్రాంతాన్నే కాదు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఏకకాలంలో 26 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. అమరావతి నిర్మాణం పూర్తయితే రాష్ట్ర ప్రజలకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి... ప్రభుత్వానికి పాలన సులభతరం అవుతుందన్నారు నారాయణ.

ఇక అమరావతి నిర్మాణంలో బిల్డర్ల పాత్ర కూడా చాలా వుంటుందని మంత్రి నారాయ తెలిపారు. రాజధాని ప్రాంతంతో నిర్మాణరంగం కొంతపుంతలు తొక్కుతుందని అన్నారు. ప్రభుత్వం కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లకు అండగా వుంటుంది... వారు అన్ని అనుమతులు సులభంగా పొందేలా ప్రత్యేక సాఫ్ట్ వేర్ తీసుకువస్తామని ప్రకటించారు. మున్సిపల్ శాఖతో అన్ని శాఖలను అనుసంధానం చేసేలా ఈ సాఫ్ట్ వేర్ వుంటుందన్నారు. సింగిల్ విండో అనుమతులపై ప్రభుత్వం సానుకూలంగా వుందన్నారు. లే అవుట్ లు,భవన నిర్మాణాల అనుమతులను సరళతరం చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. కాబట్టి నిబంధనలు ఉల్లంగించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు.

ఇక చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా బడ్జెట్ లో రాజధాని నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించింది. 15000 కోట్ల రూపాయలను అమరావతి నిర్మాణంకోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అందించనున్నట్లు కేంద్రం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. దీన్నిబట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణాన్ని ఎంత సీరియస్ గా తీసుకున్నారో అర్థమవుతుంది. గత వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లు అమరావతిని అస్సలు పట్టించుకోలేదు. మూడు రాజధానుల పేరిట విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా మార్చేందుకు ప్రయత్నించారు. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తూ అమరావతి నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారు. కానీ ప్రజలు వైఎస్ జగన్ పాలనను తిరస్కరించి తిరిగి చంద్రబాబుకు పట్టం గట్టారు. అధికారంలోకి రాగానే జగన్ మూడు రాజధానుల నిర్ణయాన్ని పక్కనబెట్టి తిరిగి అమరావతి నిర్మాణంపై దృష్టిపెట్టారు చంద్రబాబు. అందులో భాగంగానే త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.

# 4 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవి.!

ఆంధ్ర ప్రగతి ప్రకాశం ఆగస్టు 24: ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలం మారెళ్లలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను శనివారం ప్రారంభించారు. ఓర్సీహెచ్ సంస్థ నిర్వహణలో ఈ ప్లాంట్ రూపుదిద్దుకుంది. సుమారు 18 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్ ను కేవలం 80 రోజుల్లోనే పూర్తి చేశారు. ఈ సోలార్ ప్లాంట్ నుంచి విద్యుత్ మారెళ్ల సబ్ స్టేషన్ కు అనుసంధానం చేశారు. అనంతరం ఇది గ్రిడ్ కు కనెక్ట్ అవుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడారు. సోలార్, విండ్ పవర్ కు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలం మారెళ్లలోని వ్యవసాయేతర భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సోలార్ ప్లాంట్ లు రాష్ట్ర వ్యాప్తంగా మరెన్నో రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తితో కర్బన ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలను అందజేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో కనీసం 100 మెగావాట్ల ఉత్పత్తి కూడా జరగలేదని మంత్రి ఆరోపించారు. దీంతో నాడు ప్రజలకు కరెంట్ కష్టాలు తప్పలేదని అన్నారు. నేడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో ప్రజావసరాలకు, పారిశ్రామిక అవసరాలకు సరిపడ విద్యుత్ ను అందిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. భవిష్యత్తులో చంద్రబాబు సూచనతో సోలార్, విండ్, పీఎస్పీ వేస్ట్ మేనేజ్?మెంట్ ప్లాంట్?తో విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వివరించారు. రానున్న రోజుల్లో



సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో ఏపీని అగ్రగామిగా నిలిపే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు. అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య. దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. డాక్టర్ కడియాల లలిత్ సాగర్. విద్యుత్ ఎస్ ఇ కె వివి సత్యనారాయణ. డి ఈ ఎస్ కే కరీం. ఏ డీ ఈ కే పిచ్చయ్య. ఏ ఈ వీరబ్రహ్మాం. ఐ ఎల్ ఐ ఓ ఎస్ సీఈవో నవీన్ ఉన్నాం. సీఈఓ అశోక. కంపెనీ ఇంజనీర్లు. టిడిపి నాయకులు మారెళ్ళ సుంకర రాఘవరెడ్డి. సోమేపల్లి శ్రీనివాసరావు. మట్ట సుబ్బారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# రెడ్లకు మళ్లీ షాక్ ఇచ్చిన జగన్..!



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 24: వైసీపీ అధినేత జగన్ రెడ్డి సామాజిక వర్గానికి మరోసారి భారీ షాకిచ్చారు. ఇది హైఓల్టేజ్ రేంజ్‌లో ఉండడం గమనార్హం. ప్రస్తుతం శాసనమండలిలో విపక్ష నాయకుడిగా ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పక్కకు తప్పించి ఆస్థానంలో తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన బొత్స సత్యనారాయణను నియమించారు.బొత్స సత్యనారాయణ సీనియర్ నాయకుడే అయినప్పటికీ ఇప్పటికే తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని తమను పట్టించుకోవడం లేదని భావిస్తున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన లేళ్ల అప్పిరెడ్డిని తప్పించడం ఆ వర్గంలో తీవ్ర చర్చకు దారితీసింది.వాస్తవానికి జగన్మోహన్ రెడ్డిని రెడ్డి సామాజిక వర్గం ఓన్ చేసుకుంది. ఆయన వెంటే గత పది ఏళ్ల పాటు నడిచింది. అయితే వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్ తన స్టాండ్ మార్చుకుని ఎస్సీలు ఎస్టీలు మైనారిటీలు బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో రెడ్డి సామాజిక వర్గం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేదని తమను అసలు పట్టించుకోవడం లేదనీ వారు అనేక సందర్భాల్లో చెప్పారు. అయినప్పటికీ జగన్ తాను తీసుకుని నిర్ణయానికి కట్టుబడ్డారు.ఫలితంగా రెడ్డి సామాజిక వర్గం జగన్ను దూరం చేసింది. ఈ ప్రభావం ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీగా పడింది. రెడ్డి సామాజిక వర్గం అండ లేకపోవడంతో జగన్ దారుణంగా పడిపోయారు. 151 స్థానాల నుంచి ఏకంగా 11 స్థానాలకు వైసీపీ దిగజారిపోయింది. ఆ తర్వాత అయినా జగన్ వాస్తవాలు తెలుసుకుంటారని రెడ్డి సామాజిక వర్గాన్ని మచ్చిక చేసుకుంటారని అందరూ భావించారు. రెడ్డి సామాజిక వర్గంలోనూ ఇదే తరహా చర్చ నడిచింది. తమ విలువ ఇప్పటికైనా తెలుసుకుంటారని అనుకున్నారు.

కానీ రెడ్డి సామాజిక వర్గానికి ఉన్న కీలకమైన పదవిని కూడా ఇప్పుడు తీసేయడం ఆస్థానంలో తూర్పు కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడంతో ఇప్పుడు మరింతగా రెడ్డి సామాజిక వర్గం జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. జగన్ ఇక మారడని తాము ఎందుకు సపోర్ట్ చేయాలని అనేకమంది నాయకులు అంతర్గత చర్చల్లో చెప్పుకొస్తున్నారు. దీనిని బట్టి భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డికి రెడ్డి సామాజిక వర్గం మరింతగా దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది. చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కు మంత్రి నారా లోకేష్ ఆర్థిక సాయం.!

ఆంధ్ర ప్రగతి మంగళగిరి ఆగస్టు 24: రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.3 లక్షలు అందజేశారు. మాల్టా దేశంలోని జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు భారత దేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నారా లోకేష్ ను పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కలిశారు. చాంపియన్ షిప్ లో పాల్గొనడానికి ఆర్థిక సాయంచేయాలని అల్మాస్ కోరారు. యూరప్ ఖండంలోని మాల్టాదేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనాలంటే రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఆమె తెలిపారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని, చాంపియన్ షిప్ లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు. వెంటనే ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలను స్థానిక నాయకుల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కు అందజేయించారు. అడిగిన వెంటనే సోదరుడిలా ప్రోత్సహిస్తూ రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్ కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో



ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడారు. సాదియా చదువుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు. మాల్టా దేశంలో ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు జరిగే వరల్డ్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ పోటీలలో సాదియా పాల్గొనడం మంగళగిరి ప్రజలకు గర్వకారణమని అన్నారు. సాదియా ఆరేళ్లలోనే అద్భుత ప్రతిభ కనబరిచి దేశ చరిత్రలోనే తనదైన ముద్రవేసిందన్నారు. నిరంతరం సాధన చేస్తూ అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. మాల్టా దేశంలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి, మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కిట్స్ పంపిణీ చేశారన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం 29 సంక్షేమ కార్యక్రమాలను నారా లోకేష్ అమలు చేయడం గొప్పవిషయమన్నారు.

గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సాదియా ప్రపంచ వ్యాప్తంగా అనేక పోటీలలో పాల్గొని మంగళగిరికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారని కొనియాడారు. వరల్డ్ పోటీల్లో కూడా సత్తా చాటాలని కోరారు. సాదియా అల్మాస్ ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో 9 మెడల్స్ అందుకుని తన ప్రతిభను చాటిందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా వివిధ రకాల టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి, తాడేపల్లిలో రెండు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రిగా విద్యాశాఖను ఎంతో బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, సాదియా తండ్రి ఎస్.కె సందాని తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం దుర్ఘటనలో ప్రజల ప్రాణాలను బలిగొన్న పాపం జగన్ దే.!

### -ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిసంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24:
నాడు సీఎంగా ప్యాలస్ లో కూర్చుని పాలన గాలికొదిలేసి..
నివేదికపై స్పందించ కుండా ఇపుడొచ్చి మొసలి కన్నీరు కారుస్తూ శవాలపై రాజకీయం చేసున్న జగన్ అంటూ విరుచుకుపడ్డ షర్మిల అమాయకుల ప్రాణాలని బలిగొనడానికి కారణమై ఇపుడు ధర్నా చేస్తా.. న్యాయం చేయాలంటూ దొంగ ఏడుపులు ఏడిస్తే జనం నమ్మరు అని జగన్ కు చురక అంటించిన షర్మిల అచ్యుతాపురం మృత్యుఘోషకు, దారుణ ఘటనకు బాధ్యులై కాసుల కక్కుర్తి ధనదాహంతో ముడుపులు అందుకుని భద్రతను గాలికొదిలేసి అమాయక ప్రాణాలతో చెలగాటమాడుతూనిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపనీ యాజమాన్యంతో కలిసిపోయి జనాల బతుకులను బుగ్గిపాలు చేస్తున్న గత ప్రభుత్వ%శీ% .. ఇపుడు దొంగ కన్నీరు కారిస్తే పోయిన ప్రాణాలు తిరిగొస్తాయా..? బాధిత కుటుంబాల కన్నీళ్లు ఆగుతాయా..?గత ఏడాడి చివరిలోనే 'ఎసెన్షియా ఫార్మా' నిర్వాహకాలను ఓ రిపోర్టు బయట పెట్టిందని, ఎన్నో ప్రమాదాలపై హెచ్చరికలు జారీ చేసిందని వార్తలు వస్తున్నాయి. కానీ అప్పటి సర్కారు, ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన నుండి ఏమి నేర్చుకోకుండా, ఎదురు ఈ రిపోర్టుపై మౌనం వహించింది. పట్టుమని పాతిక కిలోమీటర్ల దూరంలో కొండను పిండి చేసి రూ.500 కోట్ల ప్యాలెస్ కట్టుకోవడానికి డబ్బు, తీరిక ఉంటాయి. వాటి మీద చూపిన శ్రద్ధ పేదల ప్రాణాల మీద చూపలేదు.. కార్మికుల ప్రాణాలంటే మాత్రం లెక్క లేదు.కూటమి సర్కారును మేము డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఎసెన్షియా కంపెనీని సీజ్ చేసి చర్యలు తీసుకోవాలి. ఇటువంటి దారుణాలు, మరీ ముఖ్యంగా విశాఖ పరిసరాల్లో మరోసారి జరగకుండా ఆకస్మిక తనిఖీల ద్వారా నియంత్రణకు పూనుకోవాలి. ఎక్కడ భద్రతా పట్ల నిర్లక్ష్యం కనిపించినా వెంటనే ఆ ప్లాంట్లు మూసివేయాలి.జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలి. లేకపోతే ప్రజలే సైకో ను తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉంది. జగన్ పిచ్చి చేష్టలు చూసి సొంత పార్టీ నేతలు దూరమవుతున్నారు. పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. కొన్ని రోజుల్లో వైసిపి భూస్థాపితం కానుంది.

# వినియోగదారులకు ఉచితంగా ఇసుక

## -సమాచారం, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెం. 08514 242011, ఇమెయిల్: dmgonandyalsandcomplaints@gmail.com

**-అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 24:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిణీ ప్రక్రియలో భాగంగా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి నియంత్రణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఇసుక విధాన పటిష్ట అమలుపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి జిల్లాస్థాయి స్టాండ్ కమిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గనుల శాఖ ఏడి రామచంద్ర, నంద్యాల ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి, డిటిసి శివారెడ్డి, కేసీ కెనాల్ ఈఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని, నంద్యాల జిల్లాలో ఇసుక నిల్వలు, స్టాక్ పాయింట్ లు లేని కారణంగా సమీప జిల్లాలైన కర్నూలు జిల్లాలోని సి.బెళగల్ మండలంలోని సుంకేసుల బ్యారేజీ, కడప జిల్లాలోని కొండాపురంలలో నిల్వ ఉన్న స్టాక్ పాయింట్ ల నుండి లోడింగ్, రవాణా చార్జీలతో వినియోగదారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. స్టాక్ పాయింట్ ల నుండి ఇసుక రవాణా చేసుకునేందుకు 123 (ఆరు టైర్లు, 10 టైర్లు) వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని... రవాణా చార్జీల భారాన్ని నెగోషియేట్ చేసి తగ్గించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రవాణా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉచిత ఇసుక సరఫరా సంబంధిత అంశాలకు సంబంధించి. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెం. 08514 242011 నెంబర్ కు కాల్ చేసి సమాచారాన్ని స్వీకరించవచ్చున్నారు. అలాగే dmgo-nandyalsandcomplaints@gmail.com ఈమెయిల్ కూడా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొలిమిగుండ్ల, బేతంచర్ల, డోన్ చెక్ పోస్ట్ లతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చాగలమర్రి, బ్రాహ్మణ కొట్కూరులలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని అక్రమ ఇసుక రవాణాపై 24 గంటల పాటు నిరంతరాయంగా ప్రత్యేక నిఘా ఉంచి నియంత్రణలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కొక్క నిఘా బృందంలో 13 మంది అధికారులు పనిచేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానంపై కమిటీ సభ్యులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయడంతో పాటు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కూడా స్టాక్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్టాక్ పాయింట్లు వద్ద వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్లతో వెళ్లి ఇసుక త్రవ్వటానికి, లోడింగ్ కు ప్రతి మెట్రిక్ టన్నుకు రు. 335/- ప్రకారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి వినియోగదారునికి 20 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక తీసుకోవచ్చున్నారు. డిజిఎం పోర్టల్ లో లాగిన్ అయితే స్టాక్ పాయింట్ లలో ఉన్న ఇసుక నిలువల వివరాలు తెలుస్తాయన్నారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ చాగలమర్రి బ్రాహ్మణ కొట్టుకూరు కొలిమిగుండ్లలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల వద్ద నుండి ఫీడ్ వ్యాకులు తీసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రవాణాకు సంబంధించి అధిక సంఖ్యలో వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించాలని రవాణా అధికారులను సూచించారు. ప్రభుత్వం నిర్ధారించిన రేటుకు మించి రవాణా చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్పీ మనోహర్ డిపిఓ మందుల వాణి గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాపురం నందు ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 24:
గత ఐదు రోజులుగా నంద్యాల పట్టణం, పొన్నాపురం ఎస్సీ కాలనీలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ప్రతి రోజూ ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కాల్వ రమేష్, కంభగౌని తిరుమల గౌడ్, పసుపుల రామ నర్సింహులు, అర్చకులు మన్యం మహేష్, బరాబరి లింగేశ్వరరావు, వెంకటరావు, నాగిళ్ల హరిబాబు, పామయ్య, జంగా లక్ష్మీకాంత్, పి.వెంకట జానకయ్య భజన గురువు నాగెళ్ళ ఆదిశేషమ్మ, చిట్టి నరసింహులు, పి. సుభద్రమ్మ, గాయిత్రి, ఎన్. లక్ష్మీదేవితో పాటు భక్త సమాజం పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 24:
పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులుపొందే విషయాలు తెలుసుకోవచ్చని నంద్యాల డి ఆర్ సి ఏడిఏ సరళమ్మ తెలిపారు. శనివారం మహానంది మండలం నంది పల్లె గ్రామంలో మేలైన సాగు యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పొలంబడి కార్యక్రమంలో నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సరళమ్మ హాజరై మాట్లాడుతూ పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందే విషయాలు తెలుసుకోవచ్చునని, ప్రతివారం రైతులు ఈ పొలంబడిలో పాల్గొనాలని కోరారు. వరిలో సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. సూడోమోనాస్ అనే జీవ సిలింద్రనాసిని ని ముందు జాగ్రత్తగా పిచికారి చేయుట ద్వారా అగ్గి తెగులు రాకుండా నివారించుకోవచ్చునన్నారు. దీనిని వాడేటప్పుడు వేరే రసాయనాలతో కలిపి వాడరాదని రైతులకు తెలియజేశారు. రైతులకు ముందస్తు బ్యాలెట్ బాక్స్ పరీక్షను నిర్వహించి, వారికి పంట సాగు పద్ధతులపై ఉన్న, అవగాహన గురించి తెలుసుకోవడం జరిగిందని, ఖరీఫ్ లో చదరపు మీటరుకు 33 వరి దబ్బులు ఉండే విధంగా చూసుకోవాలని, రైతులకు తెలిపారు. వరి గట్ల పైన కందులు , నువ్వులు లాంటివి వేసుకోవడం ద్వారా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని, గట్లపైన బంతి మొక్కలను నాటుట ద్వారా, మిత్ర పురుగులు ఆకర్షించడానికి దోహద పడతాయని, వరి నారు కొనలు తుంచి నాటుట ద్వారా తోలుచు పురుగు గుడ్లను నివారించవచ్చునని, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి గ్రామ వ్యవసాయ అధికారులు లక్ష్మీకాంత్ మధు కృష్ణ కాంత్, పల్లవి షైనీ పొలంబడి రైతులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ కె .ప్రవీణ్ కుమార్ కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

**-ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 24:
నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె . ప్రవీణ్ కుమార్ నంద్యాల జిల్లా నందు సుమారు 7 నెలలపాటు జిల్లా పోలీస్ శాఖకు సేవలందించి నేడు విశాఖపట్నం అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ విభాగానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశం నందు బదిలీపై వెళ్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ని పోలీసు అధికారులు పూలమాలు, పుష్పగుచ్చాలు, షాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ నేను జిల్లాకు రాకముందు నుండి కూడా అడిషనల్ ఎస్పీ నాకు తెలుసు చాలా పట్టుదలతో అప్పగించిన పని శ్రద్ధగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అధికారులకు సేవలు అందించడం చాలా సంతోషించవలసిన విషయమని తెలియజేశారు. మరియు ఎన్నికలలో జిల్లా ఎస్పీ కి చేదోడు వాదోడుగా ఉంటూ సేవలందించి ఎలాంటి గొడవలు అల్లర్లకు (ఆస్తి,ప్రాణ నష్టంకు) తావులేకుండా చాలా సమర్థవంతంగా పనిచేశారని అభినందించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె . ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నా యొక్క సర్వీస్ అంతటిలో మొదటిసారిగా రాయలసీమ నందు విధులు నిర్వహించానని అయినను నాకు అప్పగించిన పనిని నిష్పక్షపాతంగా సమర్థవంతంగా నా సాయశక్తుల ఉన్నత అధికారులకు ప్రజలకు సేవలు అందించాలని, నేను అనుకున్న స్థానానికి బదిలీ కావడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని పోలీస్ ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమని సుమారు 07 నెలల కాలం నాకు తోడుపాటుగా ఉంటూ సేవలందించిన పోలీస్ అధికారులు, సిబ్బంది అందరి సహకారం అభినందనీయమని, మీరు అందించిన సేవలను ఎన్నడు మరువలేనన్నారు. పట్టుదల ఉంటే ఎంతటి క్లిష్టమైన పరిస్తుతులనైనా అదిగమించవచ్చునని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బదిలీపై వెళ్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె . ప్రవీణ్ కుమార్ , డీఎస్పీలు రామంజి నాయక్, యుగంధర్ బాబు, రవికుమార్, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు మంజునాథ్ రెడ్డి, ఇస్మాయిల్, కంబగిరి రాముడు, సుబ్రహ్మణ్యం ,సుధాకర్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్లు నాగభూషణం శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కలిక వాయిదా

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 24:
ఆగస్టు 26 తేదీ సోమవారం కృష్ణాష్టమి పండుగ సంధర్భంగా నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమము"ను తాత్కలిక వాయిదా వేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ , ప్రయాసలతో నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగబోయే జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.

# బాల అకాడమీలో ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 24:
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్ దగ్గర బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని విద్యార్థుల చేత శ్రీకృష్ణ వేషధారణ వేయించి ద్వారకను తలపించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు శ్రీమతి మాధవీలత, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మరియు మాధవీ లత మాట్లాడుతూ... నాలుగో పాదం బుధవారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకి వసుదేవుల పుత్రునిగా శ్రీకృష్ణుడు జన్మించాడు. బాలకృష్ణుడు దిన దిన ప్రవర్ధ మానమగుచు తన లీలా వినోదులచే బాల్యం నుండి అడుగడుగునా భక్తులకు జ్ఞానోపదేశం చేస్తూ వచ్చినాడు. ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ వెన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు. అలా వెన్నముద్దల దొంగతనంలో కూడా మానవులకు అందని దేవరహాస్యం ఉంది. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెబుతారు. పెరుగును మదించగా మదించగా కానీ వెన్న లభ్యం కాదు కదా! అట్టి తెల్లని వెన్నను తాను తింటూ ఆ అజ్ఞానం అనే నల్లటి కుండను బద్దలు కొట్టి మానవులలో జ్ఞానజ్యోతిని వెలిగించడమే కృష్ణ సందేశంగా భావించాలి అని చెప్పారు. అలాగే చిన్నారి చేష్టలలో మరో సందేశాన్ని చెప్తారు. గోపికలు కుండలలో ఇండ్లకు నీళ్లను యమునా నదిలో నుండి తీసుకుని వెళుతూ ఉంటే రాలని విసి చిల్లుపెట్టేవాడట. అలా ఆ కుండ మానవ శరీరము అనుకుంటే ఆ కుండలోని నీరు అహంకారం. ఆ అహంకారం కారిపోతేనే గాని జీవికి ముక్తి లభించదని ఇలా వారి లీలలలోని ఆంతర్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నతనం నుండి అనేక మంది రాక్షసులను సంహరిస్తూ దుష్ట శిష్ట రక్షణ కావిస్తూ కురుపాండవ సంగ్రామంలో అర్జునునకు రథసారధి అయ్యి అర్జునునిలో ఏర్పడిన అజ్ఞానాంధకారాన్ని తొలగించుటకు విశ్వరూపాన్ని చూపించి గీతను బోధించి తద్వారా మానవాళికి జ్ఞానామృతాన్ని ప్రసాదించాడు. కృష్ణ తత్వాన్ని కొనయాడి చెప్పుటకు వెయ్యి తలలు కలిగిన ఆదిశేషులకే సాధ్యం కాదని విద్యార్థులకు వివరించారు. ఇంతటి గొప్ప కృష్ణ భగవానుని జ్ఞానబోధతో మానవుడు తనలో ఉన్నటువంటి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్నారులు కృష్ణుడు, బలరాముడు మరియు గోపికల వేషదారణలతో అందరిని అబ్బురపరిచారు.

# ఈనెల 26వ తేదీన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 24:
ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అనుకున్నదొకటి.. అయ్యింది ఒకటి.!



ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 24: చక్కని అధికారి చేతిలో బలమైన అధికారం. ఎలాంటి ఆరోపణలు లేని కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. పలు జిల్లాల్లో అనేక కీలక కార్యక్రమాలు చేసి తనకంటూ ఓ ముద్ర ఉండాలని తపించారు.అయితే.. ఎక్క డో ఆయనకు ఇంతకు మించిన అధికారం కావాలని కోరుకున్నట్టుగా ఉన్నారు. మంత్రిగానో.. ఎమ్మెల్యేగా నో.. చక్రం తిప్పాలని లెక్కలు వేసుకున్నారు. ఈ క్రమంలోనే బలమైన అధికారం ఉన్న.. ఉద్యోగాన్ని క్షణాల్లో వదిలేశారు. కానీ, ఇప్పుడు మాత్రం చేతులు కాలిపోయి.. నానా అగచాట్లు పడుతున్నారు.ఆయనే.. సీనియర్ మాజీ కలెక్టర్.. మహమ్మద్ ఇంతియాజ్. ఈ ఏడాది ఎన్నికలకు ముందు వరకు ఆయ న సీనియర్ ఐఏఎస్ అధికారి. వక్ఫ్ బోర్డుకు చైర్మన్‌గా కూడా ఉన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు కలెక్టర్‌గా కూడా పనిచేశారు. దీనికి ముందు కూడా ఆయన పలు పదవులు చేసి.. ఎలాంటి ఆరోపణలు లేకుండా మంచి పేరు తెచ్చుకున్నారు. కానీ, ఎన్నికలకు ముందు ఆయనకురాజకీయాల్లోకి రావాలని అనిపించింది. అనుకున్నదే తడవుగా.. లోతుపాతులు చూసుకోకుండానే.. ఐఏఎస్‌కు రాజీనామా చేశారు.వైసీపీ కండువా కప్పుకొని.. కర్నూలు నుంచి బరిలోకి దిగారు. భారీ ఎత్తున ప్రచారం అయితే.. చేశారు. కానీ, ఆర్థికంగా మాత్రం పెద్దగా బలం లేకపోవడంతో ఆయన ఖర్చు చేయలేకపోయారన్న వాదన ఉంది. ఎలా చూసుకున్నా కూటమి పార్టీల హవా ముందు.. అందరూ తేలిపోయినట్టే ఇంతియాజ్ కూడా తేలిపోయారు. చేసింది తొలిప్రయత్నమే అయినప్పటికీ.. 72 వేల కు పైగా ఓట్లు అయితే రాబట్టుకున్నారు. కానీ.. 18 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. సరే.. గెలుపు ఓటములు సహజం.కానీ, ఇప్పుడు పరిస్థితి ఏంటి? వచ్చే ఐదేళ్ల పాటు ఏం చేయాలన్న అంతర్మథనంలో ఇంతియాజ్ కుమిలిపోతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఓటమి తర్వాత.. పార్టీ అధినేతను కలుసుకునేందుకు ప్రయత్నించారు. ఇప్పటికి రెండు సార్లు అప్పాయింట్‌మెంట్ అడిగినట్టు తెలుస్తోంది. కానీ, జగన్ మాత్రం మౌనంగా ఉన్నారు. అప్పాయింట్‌మెంటు కూడా ఇవ్వలేదు. ఫలితంగా.. ఇంతియాజ్ మానసికంగా బాగా కుంగిపోయినట్టు మైనారిటీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అనవసరంగా రాజకీయాల్లోకి వచ్చానని ఆయన భావిస్తున్నారట. కానీ, ఇప్పుడు తిరిగి సర్కారు కొలువుల్లోకి అయితేవెళ్లలేరు కదా! ఏదేమైనా.... క్షణ కాలం చేసిన పొరపాటు.. ఐదేళ్లపాటు ఇబ్బంది పెడుతుండడం గమనార్హం.

# స్వాతంత్ర సమయోధులను స్మరించుకోవాలి

ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 24:
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

హరి శివరాం రాజ్ గురు ఆగష్టు 24, 1908 జన్మించారు.భారత స్వాతంత్ర్య ఉద్యమకారుడు. మహారాష్ట్రలోని ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. ఇతను భగత్ సింగ్ మరియు సుఖ్ దేవ్ ల సహచరునిగా ప్రసిద్ధి. 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హతమార్చినందులకు గాను ఈ ముగ్గురు విప్లవకారులు భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖ్ దేవ్ లను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో ఉరి తీశారు. మన దేశం కోసం అతి చిన్న వయస్సులోనే ప్రాణాలు త్యాగం చేసిన ఈ స్వాతంత్ర్య సమరయోధులను అనుక్షణం



స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి

శ్రీ శిరిడి సాయి విద్యానికేతన్ స్కూల్ హెచ్ ఎం కె. సురేష్ కోరారు. అలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు.చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలపండి.

# నా అల్లుని పై పవన్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 24 : తన అల్లుడు అల్లు అర్జున్‌పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి.కొన్ని రోజుల క్రితం కర్ణాటకలో పర్యటించిన పవన్.. అడవుల సంరక్షణ గురించి మాట్లాడుతూ.. ఒకప్పుడు హీరోలు సినిమాల్లో అడవులను సంరక్షిస్తున్నట్లుగా చూపించేవారని.. ఇప్పుడు వారే ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నట్లు అడవులను నాశనం చేస్తున్నట్లు చూపిస్తున్నారని అన్నారు.దాంతో అంతా ఆయన అల్లు అర్జున్ నటించిన పుష్ప, పుష్ప 2 సినిమాల గురించే అన్నారని కామెంట్స్ చేసారు. ఈ విషయం గురించి చాలా మంది చంద్రశేఖర్ రెడ్డిని కూడా అడిగారట. ఏంటండీ పవన్ అన్నది మీ అల్లుడు గురించేనా ఇలా ఎందుకు మాట్లాడారు అని అడిగారట. ఈ విషయాన్ని చంద్రశేఖర్ రెడ్డి మీడియా ద్వారా వెల్లడించారు. తన అల్లుడు పుష్ప సినిమాలో ఎర్రచందనం స్మగ్లర్‌లా కేవలం యాక్ట్ చేసాడని.. కానీ పవన్ నిజంగానే స్మగ్లింగ్ చేసినట్లు మాట్లాడారని మండిపడ్డారు. నమ్మిన వారి కోసం అల్లు అర్జున్ ఎంత దాకా అయినా వెళ్తారని అన్నారు.

# ఢిల్లీ వెళ్లి మీ బాబాయ్ కేసు కోసం ధర్నా చేయండి.!

## - జగన్‌పై మంత్రి అనిత ఫైర్.

(మొదటి పేజి తరువాయి)

ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి రెస్క్యూ ఆపరేషన్ చేయకపోతే మృతుల సంఖ్య పెరిగేదన్నారు.
ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయని.. క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రులకు తరలించామని వివరించారు. సహాయ చర్యల విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను, ఆరోపణలను మంత్రి అనిత కొట్టిపడేశారు.
ప్రమాదం రోజు విజయవాడ నుండి తాను రోడ్డు మార్గంలో ఘటనా స్థలానికి రాత్రి 12.30 కు చేరుకున్నానని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూనే ఉన్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్షతగాత్రులను పరామర్శించారని చెప్పారు. ప్రమాదం జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలించారని, తక్షణమే అధికారులతో సమీక్ష నిర్వహించారని వెల్లడించారు. సీఎం ప్రకటించిన 24 గంటల గడవక ముందే మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందజేశామన్నారు హోంమంత్రి అనిత.జగన్ ధర్నా చేయాలంటే చాలా ఉన్నాయి. ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగిన తర్వాత యాజమాన్యాన్ని ఎక్కడికి పిలిపించుకున్నారు? ఎల్జీ పాలిమర్స్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారా? ఎల్జీ పాలిమర్స్ ఘటనలో 15 మంది మృతి చెందితే 12 మందికే ఎక్స్ గ్రేషియా ఇచ్చారు. ముగ్గురికి ఇప్పటికీ ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదు. పులివెందుల ఎమ్మెల్యే అనకాపల్లి వచ్చి ప్రమాదంపై మంత్రులు, ప్రభుత్వం స్పందించడం లేదని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఎల్జీ పాలిమర్స్ ప్రమాదం జరిగిన వెంకటాపురంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. ఇప్పటికీ హాస్పిటల్ లేదు. చనిపోయిన వాళ్ళ దగ్గరికి వచ్చి నవ్వుతూ మాట్లాడతారు.
ధర్నా చేయాలంటే ఢిల్లీ వెళ్ళి ధర్నా చేయండి. మీ బాబాయ్ కేసు కోసం ధర్నా చేయండి. మీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చేస్తున్న పనులు కోసం ధర్నా చేయండి. గత ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రి ఒక్కసారైనా అధికారులతో సమావేశం నిర్వహించారా? పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగితే, పరిశ్రమ మూసివేస్తాం అని హెచ్చరించాం. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు ఉంటాయి" అని వార్నింగ్ ఇచ్చారు హోంమంత్రి అనిత.

# 2036 నాటికి

# యువత తగ్గి.. వృద్ధులు పెరిగి..!



## దేశ జనాభాపై ప్రభావం కేంద్ర గణాంకాల శాఖ నివేదిక

**ప్రస్తుతం యువత జనాభా అధికంగా ఉన్న భారతావని.. మరో పుష్కర కాలంలో వయోధికులు ఎక్కువగా ఉన్న దేశంగా మారనుంది.**

హైదరాబాద్: ఆంధ్ర ప్రగతి ఆగస్టు 24:
దేశ జనాభాలో 15 ఏళ్లలోపు బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గి 60 ఏళ్లు పైబడినవారి జనాభా పెరగనుంది. దేశ జనాభా 140 కోట్లు కాగా 2036 నాటికి 152.20 కోట్లకు చేరనుంది. 2021లో జనాభా వార్షిక వృద్ధిరేటు 1.08 శాతం ఉంటే 2036 నాటికి అది 0.58కి పడిపోనుంది. ఈ మేరకు దేశ జనాభా పెరుగుదలపై తాజా అంచనాలతో 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదికను కేంద్ర గణాంకాల మంత్రిత్వశాఖ విడుదల చేసింది. జనాభా పెరుగుదల తీరు.. వయసుల వారీగా మహిళలు, పురుషుల శాతాలు.. బాలలు, వృద్ధుల సంఖ్యలో మార్పులను వెల్లడించింది. అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు.. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రానున్న మార్పులకు.. ఏ వయసువారిలో జనాభా పెరుగుదల ఎంత ఉంటుంది? స్త్రీ, పురుష నిష్పత్తి వంటి వివరాలు అత్యంత కీలకమని వివరించింది.

### వర్కింగ్ గ్రూప్‌లో..

ఏ దేశమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే.. జనాభాలో 'రోజూ కష్టపడి పనిచేసే (వర్కింగ్ గ్రూప్)' 15 నుంచి 59 ఏళ్ల వయసున్నవారి శాతం అధికంగా ఉండాలి. మన దేశంలో రాబోయే పదేళ్ల (2026-36)లో ఈ వర్కింగ్ గ్రూప్ శాతం దాదాపు పెరగదని అంచనా. ఉదాహరణకు 2026లో దేశ జనాభా 142.59 కోట్లుంటే వీరిలో వర్కింగ్ గ్రూప్ సంఖ్య 92.39 కోట్లకు (64.79 శాతం) చేరనుందని అంచనా. 2036 నాటికి జనాభా మరో పది కోట్లు పెరిగినా.. వారిలో వర్కింగ్ గ్రూప్ మాత్రం మరో 0.2 శాతంలోపు మాత్రమే పెరిగి వారి జనాభా 98.85 కోట్లకు చేరుతుంది. 15 ఏళ్లలోపు బాలలు తక్కువగా ఉండటంతో పాటు, ఇప్పుడు 47 ఏళ్లలోపు వయసున్న వారంతా 2036 నాటికి 59 దాటిపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

### తెలుగు రాష్ట్రాల్లో..

దేశంలో 60 ఏళ్ల వయసు దాటిన జనాభాలో మహిళల శాతం ఎక్కువగా ఉంది. వయసులవారీగా స్త్రీ, పురుష నిష్పత్తిని పరిశీలిస్తే దేశంలోనే అత్యధికంగా వయోధికులైన మహిళలున్న రాష్ట్రాల్లో తెలంగాణ, ఏపీ 5వ స్థానంలో ఉన్నాయి. 60 ఏళ్లు నిండిన ప్రతి వెయ్యిమంది పురుషులకు 1,119 మంది మహిళలు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నారు. ఈ సంఖ్యలో కేరళ (1,206), గోవా (1,200), ఛత్తీస్‌గఢ్ (1,159), గుజరాత్ (1,132)లు తొలి 4 స్థానాల్లో ఉన్నాయి. కేంద్రపాలిత ప్రాంతమైన దమన్ దీవ్ 1,331 మందితో దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఆరేళ్లలోపు వారి నిష్పత్తిని పరిశీలిస్తే.. ఏపీలో ప్రతి వెయ్యిమంది బాలురకు 939 బాలికలు ఉండగా.. తెలంగాణలో 937 మంది ఉన్నారు.

### నివేదికలోని ముఖ్యాంశాలు..

వయసులవారీగా జనాభా శాతాల్లో 2036 నాటికి చాలా మార్పులు రానున్నాయి. 2026లో దేశజనాభా 142.59 కోట్లకు చేరనుంది. వీరిలో 15 ఏళ్లలోపు బాలలు 24.4% ఉంటారు. 2036 నాటికి అది 20.5 శాతానికి తగ్గుతుంది. పెళ్లిళ్లు ఆలస్యం కావడం.. సంతానోత్పత్తి రేటు తగ్గడం.. బాలల శాతం పడిపోవడానికి ప్రధాన కారణాలు.

2026-36 మధ్యకాలంలో పురుషుల్లో 60 ఏళ్లు పైబడినవారి శాతం 10.7 నుంచి 12 శాతానికి, మహిళల్లో 13.4 నుంచి 16 శాతానికి పెరగనుంది. బాలల శాతం తగ్గుతుంటే.. వయోధికుల శాతం పెరగనుండటం అనేక హెచ్చరికలను సూచిస్తోంది. ప్రధానంగా 60 ఏళ్లు నిండినవారి సంక్షేమానికి ప్రభుత్వాలు మరింత ఎక్కువగా నిధులు వెచ్చించాల్సి వస్తుంది. పలు పథకాలను సైతం చేపట్టాల్సి ఉంటుంది.

# ల్యాబ్ లో ప్రమాదం

## 24 మంది విద్యార్థులకు అస్వస్థత

**బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ఘటన**
**ప్రయోగాలు చేస్తున్న సమయంలో వెలువడిన వాయువులు**
**ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి**
**హుటా హుటిన హాస్పటల్ కు తరలింపు**
**స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

గుంటూరుఆంధ్ర ప్రగతి ఆగస్టు 24:
బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో శనివారం ప్రమాదం చోటు చేసుకుంది. సైన్స్ ల్యాబ్‌లో అనుకోకుండా ప్రమాదకర వాయువులు విడుదలయ్యాయి. దీంతో ల్యాబ్‌లో ఉన్న విద్యార్థులు



అస్వస్థతకు గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరిగెత్తారు. మరికొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ఉపాధ్యాయులు వారిని బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అధికారులతో మాట్లాడిన చంద్రబాబు ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీసారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి.పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని.వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం విజయవాడకు,లేదా గుంటూరుకు పంపాలని ఆదేశించారు ..